# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 05 జులై, 2025 | పేజీలు : 08


### సిగాచి రసాయన పరిశ్రమ పేలుడుపై న్యాయవిచారణ జరిపించాలి



మెయిన్‌లో

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య



ములుగు కలెక్టర దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:**తెలంగాణ సాయుధ పోరాట యోదుడు, ఉద్యమకారుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా సంక్షేమ భవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణమని, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆధ్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సర్దార్ సింగ్, నరిగె రాజ్ కుమార్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు సాంబయ్య, జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షుడు యార మల్లయ్య, గోవింద్ రాజ్‌కుమార్, కురుమ యువ చైతన్య అధ్యక్షుడు నరిగె సంపత్, ములుగు మండలాధ్యక్షుడు రాసా కుమార్, ములుగు జిల్లా కోశాధికారి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ఎస్‌సి వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, బిసి కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు సరిత, మానస, రేణుక, సాదలు, కుమారస్వామి, ప్రతాప్, గోపాల్ చారి, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

### 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు

# వామపక్షాల మద్దతు

సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు భిక్షపతి, ప్రభాకర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సమ్మెకు వామపక్ష పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీపీఐ, సీపీఎం, న్యూడెమొక్రసీ, ఆర్‌ఎస్పీ పార్టీల

తరువాయి 2లో

### భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో

# వేగం పెంచాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూ భారతి రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరానికి తహశీల్దార్లు మరింత వేగవంతం చేయాలని, షెడ్యూల్ సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పురోగతిపై రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తగిన షెడ్యూల్ సిద్ధం చేసి, దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని, నో టీసుల్లో సూచించిన తేదీన విచారణ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 48,651 దరఖాస్తులు వచ్చాయని, కానీ ఇప్పటి వరకు 1600 నోటీసులు జారీ చేశారని వేగం పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున అంతకుముందే దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారంలో పురోగతి చాలా తక్కువగా ఉందని వేగం పెంచాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ ఇండ్ల నిర్మాణానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని, డిఆర్డీఓకు సూచించారు. ఇళ్ళు నిర్మాణానికి ఇసుక కొరత లేదని దశల వారిగా నిర్మాణ ప్రగతిపై నిధులు జమ జరుగుతుందని, జాప్యం చేయక నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 4779 ఇండ్లు మంజూరు అయ్యాయని 1558 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 2794 ఇళ్లు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ చేసిన ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలలో రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ



హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/కాజీపేట :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్ వివరాల నమోదు రిజిస్టర్, మందుల నిల్వ గది, కార్యాలయం గది, ల్యాబోరేటరీ గది, రికార్డు, ఇన్ పేషంట్ వార్డు ను తనిఖీ చేశారు. ఇన్ పేషంట్ వార్డు లో చికిత్స పొందుతున్న మహిళతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది గర్భిణులు వస్తున్నారు, వైద్యులు, ఆశా కార్యకర్తలు గర్భిణుల గురించి పర్యవేక్షణ చేస్తున్నారా, పీహెచ్సీకి రెగ్యులర్ చెకప్ కి వస్తున్నారా అని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి,ఇఔషధీ పోర్టల్ లో పీహెచ్సీకి కావాల్సిన మందుల ఎలా నమోదు చేస్తున్నారు అని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇండెంట్ నమోదు ను ప్రత్యేకంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణులు వైద్య సేవలను అందుకునే విధంగా చూడాలని వైద్యులు సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గర్భిణులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేలా వైద్యులు సిబ్బంది ఆశా కార్యకర్తలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, తదితరులు పాల్గొన్నారు.కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

కాజీపేట తహసీల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల గది ని పరిశీలించారు. కార్యాలయంలోని అధికారులు, సిబ్బందిని గురించి అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గురించిన వివరాలను తహసీల్దార్ భావు సింగ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐలతో రెవెన్యూ సంబంధిత అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేశారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ ప్రణయ్ కుమార్, ఆర్ఐలు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు..

# పోతన ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మహా నగర పాలక సంస్థ వరంగల్ ప్రాంతం లోని పోతన నగర్ లో నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరు ను అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ, ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు అవసరం మేరకు యంత్రాలకు మరమ్మతులు చేయించేలా చూడాలని, ట్రాన్స్ ఫర్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని స్వచ్ఛ ఆటోలు తడి పొడి చెత్త ను వేయడానికి వీలుగా వేరుగా కంపార్ట్మెంట్లు ఉండేలా చూడాలని, ఖచ్చితంగా ప్రజల నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించేలా ప్రోత్సహించి అవగాహన కలిగించాలని, ట్రాన్స్ఫర్ స్టేషన్ ను మరింత బలోపేతం చేసి చెత్త తరలింపులో వేగం పెరిగేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా॥ రాజారెడ్డి ఇంచార్జి ఎస్ఈ మహేందర్, ఏంహెచ్ఓ డా॥ రాజేష్, ఏఈలు సంతోష్ కుమార్, ఫణి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతికి ఎంపిక పరీక్ష

**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ మామూనూరు లోని జవహర్ నవోదయ వి ద్యాలయంలో 2026–27 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశాలకు 13 డిసెంబర్ 2025 నాడు ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతూ మే1,2014 నుండి జూలై31, 2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఎంపిక పరీక్షకు అర్హులు అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 3,4వ తరగతులు చదివి ఉండాలన్నారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు జూలై 29వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో wwnavdaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. మిగతా వివరాలకు 9491034552 నంబర్లను సంప్రదించాలన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయండి : ఉపేందర్



**ప్రజాపక్షం/గూడూరు:**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాటుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని ఈ నెల 9 న తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎం సిపిఐయు మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో ఎంసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఎంఎల్ న్యూడెక్రసి పార్టీల సమావేశం జరిగింది. ముందుగా సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు పాషా మైలారం షిగాచి పరిశ్రమల్లో జరిగిన అగ్నిప్రమాదంలో మరిణించిన కార్మికుల మృతికి రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఎంసిపిఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయకార్యదర్శి కామ్రేడ్ నూకల ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26.000 ఇవ్వాలని పని ప్రదేశంలో కార్మికులకు భద్రత కల్పించాలని తదితర డిమాండ్లను అమలు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మెకు కమ్యూనిస్టు వామపక్ష పార్టీలకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని కావున ఈనెల 9 న జరిగే నిరసన కార్యక్రమాల్లో గూడూరు మండల కేంద్రంలో అన్ని వర్గాల ప్రజల రైతులు కూలీలు గ్రామపంచాయతీ కార్మికులు అమాలి కార్మికులు అంగన్వాడి ఆశా వర్కర్ తదితర రంగాల కార్మికులు ప్ర.లు సమ్మెల్లొ పాల్గోని సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐ(యు) సిపిఎంఎల్ మాస్ లైన్ సిపిఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు ఈసం రామయ్య గుండగాని సత్తయ్య కటకం బుచ్చిరిరామయ్య ఎర్రబెల్లి రాజు పెద్దకాసు కోమరుమల్లు వీరెల్లి కోమురయ్య తదితరులు పాల్గోన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



**ప్రజాపక్షం/మహబూబాబాద్/గూడూరు:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మానుకోట జిల్లా ఆదివాసి వైస్ చైర్మన్ భూక్య పద్మ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి చిల్పూరి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన మల్లికార్జున కార్గే బహిరంగ సభకు మీరు హాజరవగా అనంతరం మీడియాతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా కార్యకర్తలు అహర్నిశలు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో ఎవరికి అవకాశం వచ్చిన అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపు కోసం పనిచేయాలని వారు తెలిపారు. మానుకోట జిల్లా నుంచి ప్రతి గ్రామాన పార్టీ అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గోన్నారు.

## ఒక్కరోజు సమ్మెతో కేంద్రానికి గుణపాఠం చెప్పాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ఈనెల 9న జరిగే ఒక్కరోజు టోకెన్ సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సత్తా చాటి తగిన గుణపాఠం చెప్పాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, పసునూటి రాజేందర్ కంపేటి రాజయ్య,బడి తల సమ్మయ్య అన్నారు. శుక్రవారంభూపాలపల్లి ఏరియా కేటీకే వన్1 ఇంక్లైన్ గని వద్ద సింగరేణి లో ఫిట్ సెక్రటరీ ఏ సదయ్య అధ్యక్షతన కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ద్వార (గేట్ మీటింగ్) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ, అనేక త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కుట్రలో భాగంగా 4 కోడ్స్ తీసుకువచ్చిందని, మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వ చ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను 4 కార్మిక కోడ్స్‌గా మార్చి పార్లమెంటులో బిల్లు చేసి ఆమోదించి కార్మిక హక్కులను కాల రాసిందని వారు మండి పడ్డారు. కార్మికులకు నష్టాన్ని చేసే నాలుగు నల్ల కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ సింగరేణి హక్కుల రక్షణకై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మోట పలుకుల రమేష్, జోగబుచ్చయ్య, మధుకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి జి.శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, హైమద్ ఖాన్, గూడె ఐలయ్య, దేవ, సదానందం కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆకట్టుకునేలా జనగామ పట్టణం

### పనులపై సమీక్షలో అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :**జనగామ పట్టణాన్ని అందంగా, ఆకట్టుకునేలా తీర్చిదిద్దడం జరుగుతుందని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. వుక్రవారం జనగామ పట్టణంలో జరుగుతున్న పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంటను కోటీ 50లక్షల రూపాయలలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. బతుకమ్మ కుంట చుట్టు పాదాచారులకు పాత్ వే నిర్మాణంతో పాటు సేద తీరేందుకు బేంచీలు, జిమ్, ఇపల్లలు అడుకునేందుకు పరికరనాలు, కట్టపై హైమాస్క్ లైట్లు, వేయడం జరిగిందన్నారు. కుంటలో బురద మట్టితో దుర్ఘందం రావడంతో 10లక్షల రూపాయలతో పూడిక తీయడం జరిగిందన్నారు. బస్టాండ్ చౌరస్తా హన్మకొండ రోడ్డులో సూర్య నమస్కారాల అకృత్యాలు సూర్యేట రోడ్డులో చీతాకోక చిలుక నమూని శిల్పం, ఆర్అండ్‌బి అతిధిగృహం వద్ద 12 అడుగుల ఎత్తులో నమస్కార ముద్ర, హైదరాబాధ్ రోడ్డు బైపాస్‌లో వీర నారి చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్మారక చిహ్నాలు, వాటర్ ఫౌండేషన్, హన్మకొండ బైపాప్ వద్ద ఆకర్షనీయమైన ప్రవేశద్వారం ఏర్పాటు జరుగుతుందన్నారు.

## దొడ్డి కొమరయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా గురువారం ఐడీఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని తెలిపారు. నిజాం నిరంకుశ పాలన నుంచి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు తన ప్రాణాలు ఫణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని ఆయన కొనియాడారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్,ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు వామపక్షాల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి ఎనిమిది గంటల పని విధానాన్ని ఎత్తివేసి, కార్మికుల సమ్మె హక్కును కాలరాసే విధానాలను వ్యతిరేకించాలన్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడం సరికాదని అన్నారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులు,ఉద్యోగులు కలిసి రావాలని,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడున్నర దశాబ్దాలలో కేంద్రంలో పాలక వర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో దాడి చేస్తూనే ఉన్నాయన్నారు. అధికార పార్టీలకు పూర్తి మెజారిటీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జువా పార్టీల సహకారంతో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు ప్రయత్నిస్తున్నాయన్నారు.నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరించే నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ అప్రజాస్వామికంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దుకై 2025 జూలై 9న కార్మికవర్గం మరో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధమైందని, ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివా స్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,సీపీఎం జిల్లా నాయకు లు బొట్ల చక్రపాణి, ఎం. చుక్కయ్య,గౌడుగు వెంకట్, న్యూడెమొక్ర సీ నాయకులు రాచర్ల బాలరాజు,నున్నా అప్పారావు, ఆర్ఎస్పీ జి ల్లా కార్యదర్శి కౌడగాని శివాజీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మ ణ్,మునగాల బిక్షపతి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, బొట్టు బిక్షపతి,గోకల రాజయ్య, మహేందర్, పసునూరి సునిల్‌పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/గణపురం:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గణపురం మండల కేంద్రంలో సిపిఐ నాయకులు వాల్ పోస్టర్లను (గోడ పత్రికలు) ఆవిష్కరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సో తుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్ లు మాట్లాడుతూ, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13, 14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ 5వ జిల్లా మహాసభలను ప్రజలు, మేధావులు, కార్మికులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బెల్లం భాస్కర్, మండల సహాయ కార్యదర్శులు ఇంజన్ పెల్లి శంకర్,దొగ్గేలా సుధాకర్, గనగళ్ళ జోగేశ్వరరావు, నేరెళ్ల జోసెఫ్, ఎండి.అజ్మద్, సంతోష్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన ఇసుక డంప్ నేడు వేలం పాట

**ప్రజాపక్షం/టేకుమట్ల:** మండలంలోని కలికోట మానేరు నుంచి ఇసుకను అక్రమంగా తరలించి కలికోటపల్లి శివారులో అక్రమంగా 30 ట్రాక్టర్ల లోడ్ ఇసుకను డంప్ చేశారు ఈ విషయం తెలుసుకున్నా తహసీల్దార్ విజయలక్ష్మి అదేశాల మేరకు సినియర్ అసిస్టెంట్ విజయ్ పోలీస్ సిబ్బందితో కలిసి ఎలాంటి అనుమతులు లేకుండా డంప్ చేసిన 30 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేసి పంచానామ నిర్వహించి స్థానిక పంచాయితి కార్యదర్శికి అప్పగించినట్లు తెలిపారు. .ఆసక్తి గలవారు ఎవరైనా వేలంపాటలో పాల్గోనాలని తహసీల్దార్ విజయలక్ష్మి కోరారు.

# దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు కృషి


తొర్రూరు


జఫర్‌గడ్


నల్లబెలి


ఆత్మకూరు



నర్సంపేట

**ప్రజాపక్షం/ తొర్రూరు :** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, తెలంగాణ భగత్‌సింగ్ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, భూమి కోసం, భుక్తి కోసం, దున్నేవాడికి భూమి అన్న నినాదంతో నాటి రామచంద్రారెడ్డి అరాచక సైన్యమైనటువంటి రజాకారులను ఎదిరించారని గుర్తు చేశారు. హాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్‌కుమార్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కోటగిరి యా కాంతం, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

**జిఎంపిఎస్ ఆధ్వర్యంలో...**

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఉద్యమస్ఫూర్తితో గొల్ల కురుమ యువత తమ హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్దం కావాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీఎస్)జిల్లా ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య, సంఘం సీనియర్ నాయకులు బొమ్మనబోయిన వెంకన్న పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం జిల్లా నాయకులు పోసాని సంతోశ్‌యాదవ్, నూకల హరీశ్, జీఎంపీఎస్ తొర్రూరు మండల కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు నాగరాజు, ఎర్రం రాజు, సహాయ కార్యదర్శి కుమార్, గిరిజన సంఘం నాయకులు భీమానాయక్, బహుజన సామాజిక కార్యకర్త పాల్గొన్నారు.

**నల్లబెల్లి :**వెట్టి బానిసత్వానికి అణిచివేతకు ఎదురు తిరిగిన దొడ్డి కొంరయ్య స్పూర్తితో ప్రజలు ముందుకు సాగాలని వరంగల్ జిల్లా బిసిహక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతికింది కుమారస్వామి కోరారు. శుక్రవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొంరయ్య 79 వర్ధంతి పురస్కారించుకోని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు అర్పించారు బూస సదయ్య ,జక్కుల రవి ,పెద్దబోయిన రాజాలు ,కోల లింగాయ్య ,మామిండ్ల మోహన్‌రెడ్డి ,చంద్రమోహన్ ,సమ్మయ్య ,లింగాయ్య ,రామారావు తదితరులు పాల్గొన్నారు

**నర్సంపేట :** దొడ్డి కొమురయ్య సూర్తితో ఉద్యమిస్తామని జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్‌లు అన్నారు. నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి కార్యక్రమాన్ని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి కుండే లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, రాజులపాటి సూరయ్య, మెరుగు కుమార్, మేకల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుర్రి ఆంజనేయులు, బోళ్ల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో...**

భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యఅని, దొడ్డి కొమురయ్య 59వ వర్ధంతి సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య బలిదానం కొలిమోలే రాజుకుంది, భూస్వాముల ఆగడాల్నీ కాల్చి బూడిద చేసింది, దొడ్డి కొమురయ్య అక్షరాస్యడు కాదని, మార్క్స్ ను చదవలేదు, మావోను అధ్యయనం చేయలేదని, కానీ వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి అగ్గి రాజేశాడన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, పరికి మధుకర్ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, మండల, పట్టణ నాయకులు బుర్రి ఆంజనేయులు, పుచ్చాకాయల నర్సింహా రెడ్డి, నాయకులు లక్క రాజు, తోటకూరి రాజేష్, కందికొండ సంతోష్, వీరన్న, ప్రశాంత్ నర్సింహారాములు తదితరులు పాల్గొన్నారు

**యాదవ సంఘం ఆధ్వర్యంలో...**

దొడ్డికొమురయ్య ఆదర్శంగా తీసుకొని గొల్ల కురుమలు, బీసీలు ఆత్మగౌరవ పోరాటాలు చేయాలని బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. నర్సంపేట యాదవ నగర్ యాదవ సంఘం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా బీసీ పవర్ అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు బీసీ పవర్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు మద్యబోయిన రమేష్ యాదవ్, బీసీ ప్రజాసంఘాల నాయకులు, రైతు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

**ఆత్మకూరు :**ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి ఘనంగా జరిపారు. దొడ్డి కొమురయ్య గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 79 వ వర్ధంతి గ్రామ అధ్యక్షులు మంగ రాజు ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచడం జరిగినది. పెంచికలపేట కురుమ కులస్తులు భారీ గా పాల్గొన్నారు.

**గూడూరు:** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మేళనానికి మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న నెక్కోండ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డిలు తో పాటు మండల నాయకలు బస్సులో భారిగా తరలి వెళ్లారు .స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా హైదరాబాదులోని ఎల్బీస్టేడియంలో గ్రామ పార్టి అధ్యక్షుడు సమ్మేళనం సామాజిక న్యాయసమరభేరి సభకు అఖిల భారత కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే ఈసమావేశానికి హాజరువుతుండగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పార్టి అధ్యక్షుడు చిట్టె వెంకన్న మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి లు గూడూరు మండలంలోని అన్ని గ్రామ పార్టి అధ్యక్షులు కార్యక్రర్తలు కలిసి శుక్రవారం ఉదయం బస్సులో బయలుదేరి వెళ్లారు.

**జఫర్‌గడ్:** మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలను సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో దొ డ్డి కొమురయ్య చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, మండల నాయకులు ఎండీ షబానా, శంషుద్దీన్, సోమన్న, బుచ్చన్న, పెంటయ్య, మేరీ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో...**

దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగిద్దామని, తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని కొనసాగిద్దామని ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. ఈరోజు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సభ ఖిలా వరంగల్ మధ్యకోటలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, నగర అధ్యక్షులు ఎర్ర జయబాబు, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, గద్దల ప్రభాకర్, పి వై ఎల్ నాయకులు హరిబాబు, కుమార్, మన్నె నారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలను సాధించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** జోనల్ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహిస్తున్న భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ శుక్రవారం ఘనంగా ముగిసాయి. మూడురోజుల నిర్వహించిన ఈ డ్యూటీ మీట్‌లో జోనల్ పరిధిలో వరంగల్, ఖమ్మం పోలీస్ కమిషనరేట్లతో పాటు, మహబుబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ప్రొఫెషన్ ఫోటో, వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడ్డారు. ఇందులో ప్రతిభ కనబరిచన పోలీస్ అధికారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారుల చేతుల మీదుగా పతాకాలను అందజేసారు. ఇందులో వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగానికి 15 గోల్డ్ మెడల్స్ సహా మొత్తం31 పతకాలను సాధించారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ జిల్లాకు 17, ఖమ్మం 5పతకాలను సాధించారు. ఇందులో రాణించిన పోలీస్ అధికారులు త్వరలో వరంగల్ కమిషనరేట్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారు .ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ




ఇలాంటి డ్యూటీ మీట్‌ల ద్వారా వృత్తి నైపుణ్యాన్ని సాధించవచ్చుని, కఠోర సాధన చేస్తే కేవలం వృత్తి నైపుణ్యంతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కబరచవచ్చని. జోనల్ స్థాయిలో కబరిచిన ప్రతిభనే రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. విజయవంతంగా ఈ పోటీలను ముగించడంలో కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్,ప్రభాకర్‌రావు,బోనాల కిషన్, వరంగల్ ఏ.ఎస్పీ శుభంతో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కాజీపేట :** ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ కాజీపేట చౌరస్తాలో జూలై 9న జరిగే సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దెల ఎల్లేష్,వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ దేశంలోనే కార్మికులు దశాబ్ద కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేయటాన్ని కార్మికులంతా వ్యతిరేకించాలని అన్నారు. కొత్తగా తెచ్చిన చట్టాలను ఉపసంహరించుకునే అంతవరకు ఐక్యంగా కార్మికులంతా పోరాడాలని అన్నారు. . ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎఐటీయుసి నాయకులు శంకర్ నాయక్, మునిగాల బిక్షపతి, రీల్ పూర్ణచందర్, ప్రవీణ్ , వినోద్ ,భవణ నిర్మాణం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సమరభేరికి తరలిన మండల కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** హైదారాబాద్‌లో తలపెట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభకు భూపాలపల్లి ఎమ్మేల్యే గండ్ర సత్యనారాయణరావు,జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డి అదేశాల మేరకు టేరకు మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలం నుంచి చలో హైదరాబాద్ సభకు భారీగా తరలి వెళ్లారు. హైదరాబాద్‌లో నిర్వహించే సభకు ముఖ్యఅతిధిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖార్గే ,సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు వస్తున్నట్లు దేశంలోనే తొలిసారిగా గ్రామశాఖ అధ్యక్షులతో సభ నిర్వహించడం చారిత్రాత్మికం అన్నారు.ఈ సభ ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిగా పార్టీ శ్రేయస్సు కోసం పనిచేయాలని కొటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. అన్ని గ్రామశాఖ అధ్యక్షులు,మండల నాయకులు,జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్ఆర్ యూనివర్సిటీలో ఆంటీ డ్రగ్స్ టీం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ శివారులోని ఎస్ఆర్ యూనివర్సిటీలో హసన్ పర్తి, పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆంటీ డ్రగ్స్ టీం సంయుక్తంగా శుక్రవారం ఆకస్మిక చేశారు. తనిఖీల్లో భాగంగా బాయ్స్ హాస్టల్ గదులలో, క్యాంటీన్ చుట్టుపక్కల ప్రదేశాలలో అదేవిధంగా పార్కింగ్ చుట్టుపక్కల ప్రదేశాల్లో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి డాగ్స్ గాడ్ సహాయంతో యూనివర్సిటీలో గల వివిధ ప్రదేశాలను విద్యార్థుల గదులలో తనిఖీ చేశారు. హసన్ పర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వట్టె. చేరాలు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సతీష్, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐ దేవేందర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగులో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల రోజుల( జులై 4వ తేదీ నుండి 31 వరకు ) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ తెలిపారు. దీని ప్రకారం పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్‌పి సూచించారు. కావున శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ఖానాపూర్:**నర్సంపేట ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండలంలోని వేపచెట్టు తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర గ్రామ పార్టీ అధ్యక్షుల సమావేశంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు పాల్గొననున్న నేపథ్యంలో సమావేశానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తరలి వెళ్ళారు. తరలివెళ్లిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్, మూడు దేవేందర్, జాటోత్ నరసింహ, ఇస్లావత్ లక్ష్మ ణ్, మూడు పూలుఉన్నారు.

# ఎన్నికల హడవుడి కోసమే బిటి రోడ్ల ప్రారంభం

## బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల హడవుడి కోసమే బిటి రోడ్డు పనులను ప్రారంభించుకుటకు మొబైల్ శిలా పలకాలతో నర్సంపేట ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి శంకుస్థాపనలు చేస్తున్నారని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రొసిడింగ్‌లతో నర్సంపేట మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి పనులు ప్రారంభించి కాంట్రాక్టర్లు మెటల్ పోసినప్పటికి పనులు ఎందుకు చేయడం లేదో స్థానిక ప్రస్తుత ఎంఎల్‌ఎ సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు. నల్లబెల్లి మండలంలోని ఇటుకాలపల్లి క్రాస్ రోడ్డు నుండి మేడేపల్లి వరకు, రుద్రగూడెం గ్యాస్ గోదాం నుండి ఓల్లెనర్సయ్యపల్లి వరకు బిటి రోడ్లు ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి పనుల కోసం మొ బైల్ శిలా పలకలతో పనులకు శంకుస్థాపనలు ఎలా చే స్తారని ఎద్దెవా చేశారు. మాజీ ఎంఎల్‌ఎ పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండలానికి 14 లింకు రోడ్లకు నిధులు తీసుకు వస్తే ఆ పనులను పక్కన పెట్టి గ్రామాల అభివృద్ధిని ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి మరిచి పోయారన్నారు. పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ ,మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ ,మాజీ సర్పంచులు నానాబోయిన రాజారాం ,ఊరటి అమరేంధర్ ,బిఆర్‌ఎస్ మండల పార్టీ నాయకులు ఇంగ్గీ శివాజీ ,బూస సదయ్య ,పాండవుల రాంబాబు ,మామిండ్ల మోహన్‌రెడ్డి ,గండు శ్రీధర్ ,వెనుక

# రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ అన్ని విధాలుగా అండగా ఉంటుంది

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**చుక్క రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చల్వాయి గ్రామంలో చుక్క రమేష్ ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కావాలని కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ప్రజలలో అభాసుపాలు చేయడానికి బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి రెచ్చగొట్టే విధంగా వారిని ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నారని అన్నారు. ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల మాయమాటలకు మోసపోవద్దని ఆత్మహత్యలు చేసుకోవద్దని ఏదైనా సమస్యలు ఉంటే కాంగ్రెస పార్టీ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపెడతమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 17 నెలలకే ములుగు నియోజకవర్గంలో 6వేల ఇండ్ల ఇచ్చిన ఘనత మంత్రి సీతక్కకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

## హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దొడ్డి కొమురయ్య, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై వి గణేష్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మ ణ్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, బిసి సంఘ నాయకులు ఏ. శ్రీనివాస్ యాదవ్ బి. శ్యామ్ యాదవ్, పి.రమేష్, బిక్షపతి, కె.ప్రకాష్, నరసింహులు,అంకయ్య ఇతర అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహా నగరాన్ని ముంపు నుంచి కాపాడండి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ మహానగరంలో ముంపు ప్రాంతాలు ఏటేటా పెరుగుతున్నాయని, నాలాల కబ్జా, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో చినుకుపడితే నగరవాసులు జంకుతున్నారని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డబ్ల్యూజీఎంసీ కమిషనర్‌కు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో చిన్నపాటి వర్షానికే జనావాసాలు, కాలనీలు నీట మునుగుతున్నాయని ధ్వజమెత్తారు. ఖిలావరంగల్ లోని అగర్తల చెరువు కాలువ ద్వారా శివనగర్‌పై ప్రాంతం నుంచి వర్షపు నీరు శివనగర్, పెరిక వాడ, ఎస్.ఆర్.ఆర్ తోట అండర్ బ్రిడ్జి వంటి ప్రాంతాలను ముంచెత్తుతోందని, సైడ్ డ్రైన్స్ లేకపోవడంతో సమస్య ఏటేటా తీవ్రమవుతోందని వాపోయారు. ఇప్పటివరకు అగర్తల చెరువు నుంచి చేపట్టిన డ్రైనేజీ కాల్వ పనులు ఇంకా పూర్తి కాలేదని, గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యకమ్రంలో బిజెపి కార్పొరేటర్లు ఆడెపు స్వప్న, గందె కల్పన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, పెద్ది నవీన్, బిజెపి నాయకులు గందె నవీన్, ఆడెపు సదానందం, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళకృష్ణ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, పెద్ది నవీన్, బిజెపి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

# ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**జనగామ ప్రతినిధి :**నిబద్ధతకు నిదర్శణం కొణిజెట్టి రోషయ్య అని జనగామ ఇజల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి కొణిజెట్టి రోషయ్య 92వ జయంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి కలెక్టర్ పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన ఆయన పరిపాలన దక్షుడని, కీర్తి ప్రతిష్టలు పొందిన మహోన్నతుడన్నారు. ఉద్యోగులు రోషయ్యను ఆదర్శంగా తీసుకొని తమ విధుల పట్ల అంకితభావం, విధేయత చూపుతూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్‌ఓ డిప్యూటి కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



**ఏటూరునాగారం:**ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రులు కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ డిడి మాట్లాడుతూ సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు సేవ చేసిన రోశయ్య జీవితం అందరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ మేనేజర్ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రాంతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల పార్టీ, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మధు, మండల పార్టి ముఖ్య నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సయ్య, రవీందర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, సుధాకర్, సాయిగౌడ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మహాసభకు సంపూర్ణ మద్దతు

### మద్దతు లేఖను అందించిన మహాసభ నేతలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** కాంగ్రెస్ ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాంత రిజర్వేషన్ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న ఎమ్మెల్సీ కవిత చేపట్టిన రైల్ రోకోకు శుక్రవారం ముదిరాజ్ మహాసభ నేతలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ నేతృత్వంలో నాయకులు కవితకు మద్దతు లేఖను అందజేయగా, సమాజంలో అట్టడుగున నిలిచిన బీసీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తున్నట్లు ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. బీసీలకు అన్ని రంగాల్లో అవకాశం దక్కేలా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనుండగా, పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పిలుపునిచ్చారు.

## ప్రత్యేక గుర్తింపు సంఖ్య పొందాలి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** రైతులు వ్యవసాయశాఖ ద్వారా ప్రత్యేక గుర్తింపు సంఖ్య పొందాలని శివ్వంపేట వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథాల్లో ఇది ఎంతో ముఖ్యమని, పట్టాపాస్‌బుక్కు పుస్తకం, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్ లాంటి వివరాలు ఏఈఓలకు అందజేసి 11 అంకెల సంఖ్యను పొందాలని రైతులకు తెలిపారు.

# మాదకద్రవ్యాల వినియోగం రవాణాపై ఉక్కుపాదం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం,రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధి అధికారులు అధికారులు బాధ్యతగా పని చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజానికి చీడ పురుగులా మారిన మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి చేసి యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ, జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్న కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పోలీసు యంత్రాంగం, వ్యవసాయ, రవాణా, విద్య, ఎక్సైజ్, అటవీ తదితరశాఖల అధికారులు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఎస్పీలు, పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న బిజెపి నేతలు

### గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గజ్వేల్ బిజెపి నేతలు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నట్లు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, సోషల్ మీడియా కన్వీనర్ ఖరీం, మాజీ కోఆప్షన్ సభ్యులు ఉమర్ విమర్శించారు. శుక్రవారం కేసీఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన కేసిఆర్ ను అభినందించాల్సిన బిజెపి నేతలు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటని నిలదీశారు. క్యాంపు కార్యాలయం పవిత్రమైన సేవలకు నిలయమని, ప్రజలకు భరోసా, నమ్మంక కలిగిస్తున్నట్లు చెప్పారు. గతంలో బీసీ బందు, దళిత బంధు,120 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు క్యాంపుకు కార్యాలయం ద్వారా అందించగా, ఇలాంటి పవిత్రమైన ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పేర్కొనడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పరిపక్వత లేని మాటలు మాట్లాడుతుండగా, ఇలాంటి ఆరోపణలు మరోసారి పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేతలు రా చ కొండ శ్రీనివాస్, కరీం కుమ్మరి పోచయ్య, ఏక్కల దేవి కనకయ్య, మల్లేశం, మద్ది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్.. బిఆర్ఎస్ పార్టీ భవనమా...?



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ క్యాంపు కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చివేసినట్లు గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం కేసీఆర్ క్యాంప్ కార్యాలయం వద్ద బిజెపి శ్రేణులతో కలిసి నిరసన చేపట్టిన అనంతరం ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ క్యాంపు కార్యాలయాన్ని పార్టీ ఆఫీసుగా మార్చడంతో పాటు పార్టీ సమావేశాలు, ప్రెస్ మీట్ లు, పార్టీ కార్యకర్తల జన్మదిన వేడుకలు తదితర నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు. క్యాంపు కార్యాలయం ఆరంభం నుండి ఇప్పటి వరకు కేసీఆర్ ఇక్కడికి రాకపోగా, పార్టీ నేతల వసతి గృహంగా మారిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఉప్పల మధుసూదన్ గుప్త, నాగు ముదిరాజ్, గొల్లపల్లి కుమార్, పంజాల రాజు గౌడ్, చేప్యాల వెంకట్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మాడ్గురి నరసింహా ముదిరాజ్, మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, మంద వెంకట్, కొల్పుల నరేందర్, తలారి రాజు, కుంకుమ రాణి, భక్తమాల , స్వరాజ్య లక్ష్మి, రాజేశ్వర్ చారి, రోహిత్, కొక్కొండ అభినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొణిజేటి రోశయ్య గొప్ప సేవలను మరువలేనివి

### మెదక్ జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చైర్మన్ గా పల్లెర్ల రవీందర్ గుప్త ఎన్నిక

**ప్రజాపక్షం/గజ్వేల్:** తెలంగాణ జిల్లాల్లో ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర ధర్మకర్తల మండలి చైర్మన్ గా పల్లెర్ల రవీందర్ గుప్త ఎన్నికయ్యారు. అలాగే డైరెక్టర్లుగా జగ్గయ్యగారి శేఖర్ గుప్త దేశపతి ఉషశ్రీ, గాలి కిష్టయ్య, కర్రె పద్మ, జగ్గన్నగారి సురేందర్ రెడ్డి, జెఎస్ తిరుమల్ రావు, రుద్ర శ్రీహరి, కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు గుప్త, ఎక్స్అఫీషియా సభ్యులుగా జగన్నాథ ఆచార్యులు నియామకం జరగగా, శుక్రవారం వారు క్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. కాగా మొదటగా శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్రంలో స్వామివారికి పాలక మండలి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, దేవాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ విజయలక్ష్మి నేతృత్వంలో ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉంది.

# సభకు బయలుదేరిన నాయకులు



**ప్రజాపక్షం/కొల్చారం:**కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ, గ్రామ, పట్టణ స్థాయి అధ్యక్షుల సమ్మేళనానికి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సభకు మండలంలోని వివిధ హోదాలో ఉన్న గ్రామస్థాయి నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, అశోక్, మాజీ సర్పంచ్ లు మాదవి శ్రీశైలం, శ్రీనివాస్, వడ్ల లక్ష్మి పతి, జనార్దన్ రెడ్డి, పహాడ్,ఆగం గౌడ్, తదితరులు ఉన్నారు.

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి

### -ఎంపిడిఓ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికుల ధర్నా



**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సీఐటీయూ మండల కమిటి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అనేక పనులు చేయిస్తూ వారిని జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎంపీడీఓ, ఎంపీఓలు స్పందిస్తూ పంచాయతీ కార్మికులకు జీతాలు అందేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి శంకర్, భిక్షపతి, స్వామి, చంద్రయ్య, శ్రీకాంత్, ఆగమయ్య, నర్సింలు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలు మెరుగు దిశగా సంక్షేమ పాఠశాలలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** సంక్షేమ పాఠశాలల్లో , హాస్టల్లో సకల సౌకర్యాలు మెరుగు దిశగా ప్రభుత్వం పని చేస్తుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వివిధ సంక్షేమ పాఠశాలలను, కళాశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు అందుతున్నబోధనా విధానాన్ని,మెనూ ను పరిశీలించారు. ముందుc గా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ ను స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ కళాశాలలో వసతులు మెరుగుపరిచి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన, గుణాత్మక విద్య అందించాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముం దుకు పోతుందని దానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా సంక్షేమ కళాశాలలను సందర్శించడం జరిగిందని వివరించారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని ఉపాధ్యాయులు, సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష సమ్మేళనానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో టిపిసిసి ఆధ్వర్యంలో, ఎఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ, బడుగు బలహీనవర్గాల శ్రేయస్సు కోరే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోవింద నాయక్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ అప్ప, ఆకుల శ్రీనివాస్, నీటలా క్షప్ప, శ్రీకాంత్ రెడ్డి, పంతులు భూమయ్య, సతీష్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల మధ్య విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

-పటించుకొని అధికారులు

ప్రజాపక్షం/ హత్నూర: హత్నూర మండల పరిధిలోని సిరిపురం, గ్రామంలో ఇళ్ల మధ్యలో ట్రాన్స్ ఫార్మర్ నేలపై ఉంచడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఇండ్లు ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో నని దిక్కు తోచని స్థితిలో కాలం గడుపుతున్నారు. అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా లెక్కచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఇళ్ల మధ్య నుంచి ట్రాన్స్ పార్మర్‌ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బహిరంగ సభకు కొండాపూర్ కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: జై బాబు, జై భీమ్ ,జై సంవిదాన్ కార్యక్రమంలో భాగగా శుక్రవారం రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామ స్థాయి నేతలతో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే అధ్యక్షతన జరిగే భారీ బహిరంగ సభకు ఆత్మకమిటీ చైర్మన్ వై.ప్రభు ఆధ్వర్యంలో కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ బహిరంగ సభకు ఆత్మ కమిటీ చేర్మన్ వై .ప్రభుతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్‌కుమార్ సోసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## కలెక్టర్ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలల ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :మెదక్ జిల్లాలో ఉన్నా రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ,జూనియర్ కాలేజ్ (గర్ల్స్),వెల్దుర్తి మహాత్మ జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల బాలికల పాఠశాలను, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. పాఠశాల, కళాశాలలోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్ లు, డార్మెటరీ, స్టోర్ రూంలను పరిశీలించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయం పూజా సామాగ్రి బహిరంగ వేలం

ఆలయ చైర్మన్ మల్ల గౌడ్



ప్రజాపక్షం/నర్సాపూర్: శేర్ ఖాన్ పల్లి గ్రామ సమీపంలో వెలసిన పలుగు మీది శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు సిల్డ్ టెండర్ కోసం ఈ నెల 5న బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మల్ల గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి అమ్ముకోవడం కోసం, అమ్మవారికి సమర్పించిన చీరల సేకరణ కోసం ఒడిబియ్యం, కుడుకలు, ఖర్జూ రాలు, వక్కలు సేకరించుకొనుటకు. కొబ్బరి ముక్కలు సేకరించుకొనుటకు లడ్డు ప్రసాదము, పులిహోర విక్రయించుటకు. మొక్కుబడి మేకల కోసం ఈ బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టెండర్ లో పాల్గొనాలని ఆసక్తి గలవారు దేవస్థాన కార్యాలయం నందు, ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు 9502304642, 9491992198, 9000983042 కు సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని అన్నారు. టెండర్ దక్కించుకున్న వారి కాలపరిమితి తేదీ 6 07 2025 నుంచి తేదీ 57 2026 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ దశరథ డైరెక్టర్ స్వరూప స్వామి నర్సింలు ఆలయ ధర్మకర్తలు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ హయంలో అభివృద్ధి జరుగలేదనడం హాస్యాస్పదం..

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి




ప్రజాపక్షం/రామాయంపేట: గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన పనులకే ఇప్పుడు ఎమ్మెల్యే మైనంపల్లి రో హిత్‌రావు శంఖుస్థాపనలు చేస్తున్నారని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం రామాయంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేసీఆర్ హయంలో అభివృద్ధి జరుగలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మెదక్‌లో మెడికల్ కళాశాల మేము మంజూరు చేస్తే మీరు చేశారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మెదక్ ప్రాంతంపై అభిమానం ఉంటే కొత్త నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేస్తే తాము అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈసమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మీ యాదగిరి, పిఎసిఎస్ చైర్మెన్ బాదె చంద్రం, నాయకులు పుట్టి యాదగిరి, సుదాకర్‌రెడ్డి, పోచమ్మల ఐలయ్య, హైమద్, కృష్ణాగౌడ్, భూమ మల్లేశం, సుభాష్‌రాథోడ్, ఉమా మహేశ్వర్, శ్రీకాంత్‌సాగర్, రంజిత్ గౌడ్, పొల్కం నాగార్జున, నీల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు

- అదనపు ఎస్‌పి ఎ సంజీవరావు

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: శుక్రవారం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92 జయంతి ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ సంజీవరావు, రోశయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాలులర్పించారు. ఈ సందర్బంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఆయన 2 సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా అనేకసార్లు భారత జాతీయ కాంగ్రెస్ నుండి ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే ,ఎంపిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ కళ్యాణి డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ఐ డానియాల్ యస్ బి ఎస్ఐ యాదవ రెడ్డి సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## కంది సెంటర్ జైలు సందర్శన

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య



ప్రజాపక్షం/ కంది : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య సెంట్రల్ జైలు కంది నందు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీ నందు న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బేరక్లు, గదులు, వంట, గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు.ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగింది. ఖైదీల కోసం వన్డే కూరగాయాలు ,బియ్యం ఉన్న రూమ్ ని కూడ తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రక్తహీనత పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

-మండల వైద్యాధికారి మాధురి



ప్రజపక్షం/బెజ్జంకి: విద్యార్థులు రక్త హీనత బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి మాధురి అన్నారు.శుక్రవారం మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లిలోని స్కూల్‌లో విద్యార్థులకు రక్త నమూనాలను సేకరించి హిమోగ్లోబిన్ స్థాయిని పరిశీలించారు.అనంతరం ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ రక్త హీనతను పెంపొందించేందుకు ఇనుము,విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులున్నారు.

## ఖర్గే సభకు కాంగ్రెస్ శ్రేణులు..

ప్రజాపక్షం/బెజ్జంకి: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి ముఖ్య అతిథిగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరవుతున్న సంధర్భంగా మండలం నుండి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సంధర్భంగా బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారి వద్ద స్థానిక ఎంఎల్‌ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,బైర సంతోష్,గూడెల్లి శ్రీకాంత్,అక్కరవేణి పోచయ్య,ఆయా మండలాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వ్యకి దొడ్డి కొమరయ్య




ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి: భూమి కోసం,భుక్తి కోసం ,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వ్యక్తి దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అంజయ్య అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా సమీపంలో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అంజయ్య ఎమ్మెల్సీ అంజిరెడ్డి లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా గ్రంథాయ చైర్మన్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తి నిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తి కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని తెలంగాణలో భూ స్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు . తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమానికి భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాథలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఉద్దేశంతో వీరుల జయంతి వర్ధంతులను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగాపెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య, అని ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి జగదీష్, వెనుకబడిన తరగతుల కుల సంఘం నాయకుల అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్ పుష్ప నగేష్ యాదవ్, బీరయ్య, యాదవ్ ప్రభు గౌడ్ సంబంధిత అధికారులు సిబ్బంది తదితర కుల నాయకులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో పలుగురుకులాలను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట అర్బన్ మండలం కెసిఆర్ నగర్ మహాత్మ జ్యోతిబాపులే బాలుర, పొన్నాల గ్రామ శివారులో మహాత్మగాంధీ బాపులే బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ హైమావతి అకస్మీకంగా తనికీ చేశారు. అలాగే ఇస్లామియా కళాశాలలో కొనసాగుతున్న తెలంగాణ మైనార్టీ బాలికల, పాత ఎల్లంకి ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ తనికీ చేశారు. అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల. జూనియర్ కళాశాలలను కలెక్టర్ హైమావతి అకస్మీకంగా తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, కాలం చెల్లిన వాటికి ఎట్టి



పరిస్థితుల్లో వాడకూడదని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్‌ను వేరిఫై చేస్తూ, రిజిస్టర్ తప్పనిసరిగా మెయిన్‌టెయిన్ చేయాలని ప్రిన్సిపాల్ సైతం సెలవు మంజూరు కోసం లేటర్ పెట్టుకోవాలని ఆదేశించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..

ఎఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా విద్యా వ్యాపారానికి తెరలేపుతున్న ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిఈఒ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.జిల్లా కార్యాలయంలో డిఈఇ అందుబాటులో ఉండకపోవడం చరవాణిలో సంప్రదంచటానికి ప్రయత్నం చేసినా వారు స్పందించకపోవడం గమనార్హం. విద్యార్థులకు జాతీయ విద్యా విధానం ప్రకారం అందరికీ ఒకే విద్యా,ఒకే రకమైన సిలబస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,లేదంటే అటువంటి పాఠశాలలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐఎస్ఎ ఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్,జిల్లా నాయకుడు పోతుగంటి ప్రశాంత్ పాల్గోన్నారు.

# అక్రమంగా అరెస్టు చేసిన సిపిఐ నేతలను వెంటనే విడుదల చేయాలి

విద్యార్థి సంఘం నాయకుడి డిమాండ్.

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారత యువజన సమాఖ్య నేతలను అక్రమాంగా చేయడం అరెస్టు సరికాదని వారిని వెంటనే విడుదల చేయాలని విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా సంఘం అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అయన హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన విలేలకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో తెలంగాణ పోలీసు యంత్రాంగం వివిధ విద్యార్థి సంఘాలు ఏలాంటి బందులకు గిని నిరసనలకు గాని పిలుపు నివ్వాకుండ ముందస్తుగా అతి ఉత్సహంతో విధ్యార్థి సంఘ నాయకులను అరెస్తు చేయడం సరైంది కాదని అగ్రహం వ్యక్తం చేశారు. ఏ లాంటి వారికి ఎవ్వరిని అరెస్టు చేయాలి అందుకు అరెస్టు చేయాలనే అలోచన లేనందున వారికి అవగాహణ కోసమైన కొద్ది రోజుల శిక్షణ ఇవ్వాలని కోరారు. వామపక్ష భావాలున్న భారత కమ్యూనిస్టులు పార్టీ సీపీఐ వాటి అనుబంధ సంఘాలు సమాజహితాన్ని ప్రజావ్యతిరేఖ విధానాలను అవలభిస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను పాలకుల విధానాలకు వ్యతిరేఖంగా నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. కమ్యూనిస్టు భావజాల విధానాలతో పోరాటం చేసే పార్టీలు ఎవైన నిరసనలు ధర్నాలు చేస్తే మందే అనుమతి పొందుతామని అన్నారు. గత పాలకులు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విధానంలో పాలన సాగిస్తున్నాయని అరోపించారు. ఇప్పటికైన పాలకులు ప్రజావ్యతిరేఖంగా ఏ విద్యార్థి సంఘలను గాని ప్రజాపోరాటం చేసే వారిని అక్రమంగా అరెస్తే చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.



# పాఠశాలలో గోరింటాకు సంబురాలు

**ప్రజాపక్షం/కొండపాక:** కుకునూరుపల్లి మండలం తిప్పారం ప్రాథమిక పాఠశాలలో ఆషాఢ మాసం సందర్భంగా శుక్రవారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు.పండగ వాతావరణంలో గోరింటాకు సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు జి రామకృష్ణారెడ్డి, ఎస్ మాధురి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మనం చదువుకున్న బడిపై మమకారం పెంచుకోవాలి




**ప్రజాపక్షం/కొండపాక:** విద్యాబుద్ధులు నేర్పి మంచి జీవితాన్ని అందించిన మనం చదువుకున్న బడిని మరువకుండా మమకారం పెంచుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ అధ్యక్షతన తల్లి ఒడి మన బడి అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కొండపాక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు జానకి రామ్ రెడ్డి, విజయ్ కృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త బాలకృష్ణారెడ్డి అడ్వకేట్ అనంతుల సంజయ్ కృష్ణ, వేణు మాధవరెడ్డి, ఎస్ గోవర్ధన్‌లు వారి విద్యాభ్యాసన విధానాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రఘువర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్‌రెడ్డి, కనకయ్య, సత్యలక్ష్మి, రాకేష్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రిస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది

-జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** పాశమైలారం పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద ఘటన రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతొంది. సంఘటన స్థలంలో ఇప్పటికి సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. మిస్సయిన వారి వివరాలు లభించే వరకు రెస్క్యూటీ మేలు శోదన కొనసాగుస్తామని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య తెలిపారు. ప్రస్తుతం ఇంకా 9 మంది ఆచూకి లభ్యం కాలేదు. వీరి కోసం మృతదేహాల శేషాలు వ్యక్తిగత వస్తువులు, ఆదారాలు అన్నింటిని సేకరించి అవసరమైన డిఎన్‌ఏ శాంపిల్స్ ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నా. డంపింగ్ చేసిన ప్రాంతంలో ప్రత్యేక బృందాలు శోదన కొనసాగుస్తున్నాయి. ఇప్పటి వరకు 39 మంది మృతులను డిక్లయిడ్ చేశారు. ఇందులో 5 మంది గుర్తించిన మృతదేహాలకు సంబందించిన రిపోర్టులు వచ్చే వరకు వేచి చూస్తున్నామన్నారు. డిఎన్‌ఏ టెస్టింగ్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. పోరోనెక్స్ ల్యాబ్ నుండి వచ్చే



డిఎన్‌ఏ రిపోర్టులు ఆదారంగా మృతుల గుర్తింపు చేపడుతున్నారు. ఇప్పటి వరకు 14 మంది మృతుల రిపోర్టుల కోసం నిరేక్షణ కొనసాగుతుంది.

**భాదిత కుటుంబాలకు ప్రత్యేకంగా సహాయకేంద్రం**

పాశ మైలారం వద్ద ప్రత్యేకంగా ఒక సహాయ కేంద్రా న్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ 11 మంది మిస్సింగ్ అయిన వ్యక్తుల కుటుంబీకులకు తాత్కాలికంగా వసతిని ఏర్పాటు చేశామన్నారు. వారికి అవసరమైన భద్రత ఆహారం ఆరోగ్య సదుపాయాలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించిన వెంటనే ఫ్రైజర్ అంబులెన్స్ ఏర్పాటు చేసి పోలీస్ ఎస్కార్డ్‌తో వారి స్వగ్రామాలకు తరలించడం జరగుతుందని తెలిపారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

ప్రస్తుతం 23 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరికి ప్రభుత్వ సూచనల మేరకు ప్రత్యేకవైద్య సిబ్బంది ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

# దొడ్డి కొమురయ్య అశాయాలను కొనసాగిద్ధాం

- వర్థంతి సభలో నేతల పిలుపు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అశాలయాను కొనసాగిద్ధామని సిపిఐ రాష్ట్ర మాజి కౌన్సిల్ సభ్యులు బట్టు దయానందరెడ్డి, కుర్మ సంఘం రాష్ట్ర నాయకులు భూమయ్య పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య 79వ వర్థంతిని శుక్రవారం మండలంలోని తిగుల్ గ్రామంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్ఫించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పొరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడని వారు గుర్తు జేశారు. ఆయన చరిత్రను నేటి యువత తెలుసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య వర్థంతిని అధికారికంగా చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తిగుల్ గ్రామంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా రాజకీ పార్టీల నాయకులు, కుల, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి



**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు కోనే శేఖర్ మాట్లాడుతూ ఆనాడు దొడ్డి కొమురయ్య నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి విముక్తి కోసం రైతుల హక్కుల కోసం పోరాడుతూ విసునూరు గడీలను నేల కూల్చిన ఉద్యమ వీరుడు నైజాం తుటాలకు నేలరాలిన తెలంగాణ తొలి అమరుడు కొమురయ్య అని ఆయన పోరాట స్ఫూర్తిని ఆశయంగా తీసుకోవాలని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, మాజీ జెడ్పిటీసీ పొన్నాల లక్ష్మయ్య, మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు చుక్క అశోక్, కొహెడ మాజీ ఉప సర్పంచ్ యాద అశోక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్, సిపిఐ జిల్లా నాయకులు ముంజ గోపి, మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, గోవింద్ సురేష్, కూకట్ల శ్రీశైలం, మీస కొమురయ్య, దయ్యాల రాజయ్య, సిగిరి స్వరూప రాజమల్లు, కనకయ్య, బాలయ్య, సత్తయ్య, మోహన్, వట్టి నర్సయ్య, సమ్మయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

* మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః పేద ప్రజలకు అండగా ఉంటామని లేనిపోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య,మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యువకులకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకువచ్చి యువకులకు లేనిపోని ఆశలు కల్పించిందని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని అర్హులందరికీ పథకం అందేలా చూడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. జడ్పిటిసి ఎన్నికల్లో అవకాశం ఇస్తే పార్టీ తరుపున లేదా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి అర్బన్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకుడు జెపి యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# సిద్దిపేట నుండి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** భారతదేశం మొత్తం కాంగ్రెస్‌ను అధికారం రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారని సిద్దిపేటనియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభకు సిద్దిపేట నియోజక వర్గం నుండి భారీగా కాం గ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు, సుమారు వంద కార్లతో వెళ్లిన ర్యాలికి సిద్దిపేట కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ జెండాను ఊపీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో పేద వర్గాలకు సంక్షేమ పథకాలు అందకపోవటంతో ఆ ప్రభుత్వంపై విసిగి పోయి కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టారన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు. రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ నాయకులు, కష్టపడి స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఇంటింటికి కార్యకర్తల వివరించాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్‌రావు, బొమ్మల యాదగిరి.ముద్దం లక్ష్మి, కలిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జనగామ వాసి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు నలుగురు కొత్త న్యాయమూర్తులను సిఫారసు చేసింది. ఇందులో జనగామ జిల్లా వాసి సుద్దాల చలపతిరావు పేరు ఉండడం విశేషం. 1971లో జనగామలో జన్మించిన ఆయన 1998లో బార్ కౌన్సిల్‌లో చేరారరు. సివిల్, క్రిమినల్ లాలో నైపుణ్యం కలిగిన ఆయన ప్రస్తుతం జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేస్తున్నారు.

## భూగర్భజలాలను పెంపొందించాలి

ప్రజాపక్షం/జనగామ టౌన్: నీటిని వృధాగా పోనివ్వకుండా ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటే భవిష్యత్తులో తాగు, సాగు కొరత ఉండదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా రివ్యూ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తాగు, సాగు నీరుకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే భూగర్భజలాలను సంరక్షించుకోవడం తప్పనిసరి అన్నారు. వన మహోత్సవంపై గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు పూర్తయిన నిర్మాణాలను గూగుల్ షీట్లో అప్‌లోడ్ చేయాలన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు పంపిణి చేసి శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షుడు నవీన్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ఎల్లయ్య, యాకయ్య, మాటూరి యాకయ్య, శ్రీనివాస్, ప్రకాశ్, బాలు నాయక్, పాపారావు, వేణు, యాకూబ్, కళింగరావు, కర్ణాకర్ రెడ్డి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న మహేంద్ర (మేదరి) సంఘం రాష్ట్ర మహాసభ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మహేంద్ర (మేదరి) సంఘం రాష్ట్ర మహాసభ ఈ నెల 6 న నిర్వహిస్తున్నట్లు ఖిలా వరంగల్ మహేం( మేదరి )సంఘం అధ్యక్షులు ఏ.రాజశేఖరం, ప్రధాన కార్యదర్శి శేర్ల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘం కార్య నిర్వహణ కమిటీ సమావేశం కరిమాబాద్ లో గురువారం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ నెల 6 ఆదివారం రోజున హంటర్ రోడ్ లోని అన్నపూర్ణేశ్వరి గార్డెన్స్( శ్రీ కన్వెన్షన్) లో రాష్ట్ర మహాసభ జరుగుతుందని, ఇందుకుగాను రాష్ట్ర కమిటీ నాయకులు గురువారం హాజరై పలు సూచనలు, సలహాలు తగిన ఏర్పాట్లు గురించి చర్చించినట్లు తెలిపారు. ఈ మహాసభ కు మేదరి కులస్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేసభకు కదిలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** శుక్రవారం హైదరాబాదులో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున గారికి నిర్వహిస్తున్నాం బహిరంగ సభకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామ పంచాయతీల గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ యువత మహిళా విభాగం అన్ని విభాగాల నేతలు తరలి వెళ్లారు. హైదరాబాద్ తరలి వెళుతున్న వాహనాలకు టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట న్యాయస్థానం ఏజిపి బండి శివకుమార్,రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి రావుల తిరుపతిరెడ్డి, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారాపు శిరీష, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాడిపత్రి నాగేంద్రమ్మ, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు ముక్కలను ఒక్కటి చేస్తామన్న కాంగ్రేస్ నాయకుల మాట ఏమైంది

### హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో వెంటనే కలపండి బిజెపి నాయకుల డిమాండ్

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** పరిపాన సౌలభ్యం పేరుతో గత బిఅర్ ఎస్ ప్రభుత్వం 7మండలాలున్న హుస్నాబాద్‌ను కేవలం బిఅర్ ఎస్ పార్టీ నేతల స్వార్థ రాజకీయం కోసం ప్రజాభిప్రాయం లేకుండ హుస్నాబాద్‌ను మూడు ముక్కలు చేసారు. గత ఎన్నిక ముందు కాంగ్రేస్ పార్టీ అనాటి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేటి ముఖ్య మంత్రి రేవంతురెడ్డి, నేటి హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు హుస్నాబాద్‌కు వచ్చినప్పుడు మూడు ముక్కలైన హుస్నాబాద్‌ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే ఒక్కటి చేస్తామని ఇచ్చిన మాట నేటికి 20 నెల్లు కావస్తున్న ఇంత వరకు అలీ లేదు చూలీ లేదు వెంటనే మంత్రి ప్రత్యేక చొరవతీసుకుని తిరిగి హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలుపాలని హుస్నాబాద్ బీ సీ సంఘం, బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అంబేద్కర్ సాక్షిగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేని ఏడల ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. సమవేశంలో బిజెపి నాయకులు దొడ్డి శ్రీనివాస్, సతీస్, భూక్య సంపత్‌నాయక్, మనాయకులు రాజేంద్రప్రసాదు, చందు, తదితరులు పాల్గోన్నారు.

## శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది

### డివైఎస్ఒ వెంకటనర్సయ్య



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని సిద్దిపేట జిల్లా డివైఎస్ఒ వెంకటనర్సయ్య,సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా జూనియర్ గర్ల్స్ ఫుట్‌బాల్ టీం సెలక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి 20 క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీశ్‌రావు చోరువతో సిద్దిపేట జిల్లా స్పోర్ట్స్ హబ్‌గా మారిందన్నారు. అద్బుతమైన క్రీడా మైదానములు ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇక్కడి నుండే పెద్ద క్రీడాకారులుగా ఎదుగాలని,జాతీయ,అంతర్జాతీయ క్రీడా కారులుగా ఎదుగాలని ఆకాంక్షించారు. ఈ నెల 8వ తేదీ నుండి ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికలో పాల్గొంటారని తెలిపారు.

**క్రీడాకారిణికి ఘన సన్మానం....**

తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ స్థాయి ప్రాబబుల్స్‌కి ఎంపికైన సిద్దిపేటకు చెందిన ఫుట్‌బాల్ ప్లేయర్ చైతన్య శ్రీని డివైఎస్ఒ వెంకటనర్సయ్య,సిద్దిపేట స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం,సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ తరుపున ఘనంగా సన్మానించారు.

## శాకంబరి నవరాత్రుల ఉత్సవంలో భద్రకాళి అమ్మవారు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 04:00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళ క్రమాన్ని అనుసరించి దీప్తా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని "కులసుందరీ" గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఈ రోజు తిథి నవమికి అధిదేవత దుర్గ శంకరుడికి సమరంలో అమ్మవారు దుర్గగా సహకరిస్తూ విజయాన్ని చేకూరుస్తుంది. అందుకే రాజులు, చక్రవర్తులు యుద్ధాలకు వెళ్ళేముందు దుర్గను ఆరాధించి వెళ్ళేవారు. భారత యుద్ధం ప్రారంభానికి ముందు కూడా శ్రీ కృష్ణుడు అర్జునుడిని దుర్గను ప్రార్థించమని చెప్తాడు. ఆ ప్రార్థనలో అర్జునుడు చేసిన దుర్గాస్తుతిలో దుర్గను భద్రకాళిగా పలుమార్లు స్తుతిస్తాడు అర్జునుడు. అట్లాగే కాళీ క్రమాన్ని అనుసరించి దీప్తామాతగా అలంకరించబడిన అమ్మవారు జ్ఞానశక్తిని ఇస్తుంది. దీప్తా అనగా ప్రకాశింపజేయునది. సాధకునియందు అజ్ఞాన ఆవరణమును తొలగించి జ్ఞానము ప్రసాదింపజేసి ఇహపరసౌఖ్యములిచ్చునది దీప్తా, ఈమెయే దుర్గా. దుర్గతిని నశింపజేయు కాళి యొక్క నామాంతరమే దుర్గ. వాణి, లక్ష్మి, కాంతి, సిద్ధుల నిమిత్తం ఈ దేవతలను ఆరాధించాలని శాస్త్రలు చెబుతున్నాయని ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. అట్లాగే షోడశీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవమూర్తులలో జ్ఞానశక్తిని కులసుందరీ మాతగా అలంకరించి అర్చించారు. కులసుందరీమాత సకలైశ్వర్యాలతో కులవృద్ధిని జరుపుతుంది. ఈ రోజు శుక్రవారం కూడా కావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు దేవాలయమునకు పోటెత్తారు. దర్శనమునకు వచ్చిన భక్తులకు క్యూన్ల ఏర్పాట్లు, మంచినీటి వసతి, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, నార్ల సుగుణ, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఈ.ఓ శ్రీమతి శేషుభారతిలు పర్యవేక్షించారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య కృషి మరువలేనిది



**ప్రజాపక్షం, కమలాపూర్:**కమలాపూర్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాలాభిషేకం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కమాలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కంభంపాటి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొనిశెట్టి మునీందర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ చకిలం దయాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి శ్రీనివాస్ రావు, బొల్లం రాజిరెడ్డి, వంశీధర్ రావు, పెరుమాండ్ల పరిశరాములు, వైశ్య సంఘం నాయకులు వెనిశెట్టి శివ కుమార్, పున్నం చందర్, నూక సాంబమూర్తి, వీర భద్రయ్య, సింగిరి కొండ యుగంధర్, కాంతినాథ్, సంకీస రమేష్ తదితరులు పాల్గొని ఆర్థిక మంత్రిగా సిఎంగా, గవర్నర్ గా రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రోశయ్య జయంతి ఉత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

### ఎంపిడివో గుండె బాబు



**ప్రజాపక్షం, కమలాపూర్:** వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సంబంధించిన శాఖల అధికారులు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు సూచించారు. కమలాపూర్ రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటి యజమానులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలుపాలని కోరారు. మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామ సిబ్బంది మురికి నీటి శుభ్రంగా ఉంచాలని కోరారు. బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణ మందు నిల్వ ఉంచుకోవాలని అన్నారు. కలుషిత నీరు, గాలి, ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వైధ్యాధికారి నాగరాజు వివరించారు. డాక్టర్ పద్మలత, పల్లె దవాఖాన వైద్యులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పాల్గొన్నారు.

## హైధరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** హైధరాబాద్‌లో జరిగే కాంగ్రెస్ గ్రామ పార్టి అధ్యక్షులు ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో వివిధ వాహనాలలో తరలివెళ్లారు. శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తా నుండి పలు వాహనాలలో తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుమారస్వామి, పార్టీ నాయకులు కుమార్, సోమేశ్వర్, బాలరాజు, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కారుపోతుల శ్రీనివాస్, హరీష్, రాఘవరావు, యాకాంతరావు, దేవేందర్, యాకయ్య, రమేష్, ఆదినారాయణ, భాస్కర్, నాగయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, తదితరులున్నారు.

## రూ.1.50కోట్లతో బతుకమ్మ కుంట అభివృద్ధి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మున్సిపాలిటీ అభివృద్ధి పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని బతుమకమ కుంట సుందరీకరణ పనులను రూ.1.50 కోట్లతో చేపట్టామన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.